# దేవుని ఇశ్రాయేలు

**పాఠ్యోద్దేశం :** తన ప్రజలను దేవుడు ఏర్పరచుకొనిన విధము వారి ఆత్మీయస్థితి కను గుణమైన వనియు (congruent) ఆయన ఎన్నుకొనిన పద్ధతి తన పరిపాలనను వారు అనుసరించునట్లు ప్రేరేపించుటకుపయోగింపబడినదనియు చూపుట.

## ఉపోద్ఘాతము

యుగములన్నింటిలో దేనినిబట్టి దేవుడు పనిచేసియుండెనో, మానవునిలోని అత్యున్నతస్థాయి గుణము (quality) నకును, అలాగే తన రాజ్యమును కొనసాగించు కొనుటకు దేవుడు ఉపయోగించుకొనిన పద్ధతికి సంబంధించినదియునైన సంక్షిప్త విభజనే ఈ క్రింది చార్టు.

| యుగము | మానవునిలోని గుణము | సహవాసము కొనసాగించుకొనుటకు ఉపయోగించబడిన పద్ధతి |
|---|---|---|
| ఏదెను తోట | అనభ్యంతరకరము | మధ్యవర్తిలేడు |
| ఆదాము పతనము నుండి మోషే వరకు | విశ్వాసము | విశ్వాస నియమము |
| మోషే నుండి క్రైస్తవ యుగము వరకు | *క్రియలు/ విశ్వాసము | ధర్మశాస్త్రము |
| క్రైస్తవ యుగము | విశ్వాసము | విశ్వాస నియమము |
| నిత్యపరలోకము | అనభ్యంతరకరము | మధ్యవర్తివుండడు |
| *దేవుని ఆశీర్వాదములు అనుభవించుటకు ఈ సమయమందును విశ్వాసము అవసరమైయుండినదని గ్రహింపవలసియున్నది. | | |

## పాఠము

మానవులకు సంబంధించినంతవరకు దేవునిరాజ్యము లేక పరిపాలన, దేవుడు ఎచట పాలింపగోరునో, మనమెచట ఆయనను పాలింపనిత్తుమో అచటనేయుండును. దేవునికిని, మానవునకును మధ్యగల సంబంధమును దేవుని పరిపాలనే నిర్ణయించును. దేవుని రాజ్యము ఏదో ఒక స్థాయిలో ప్రత్యక్షపరచబడని యెడల మన దేవునితో మనకు సహవాసము దొరకదు. అందుబాటులోనుండిన అత్యంత ఉన్నత ఆత్మీయ స్థాయిని ఆధారముచేసికొని దేవుడెలప్పుడును మానవులతో సహవాసము చేసి యుండెను. మధ్యవర్తి లేని తండ్రి -కుమారుల సంబంధమే అత్యంత ఉన్నతమైన స్థాయి. మోషే ధర్మశాస్త్రవిధానము అత్యంత తక్కువ స్థాయిగా నుండెను. ఏదెను తోటలో ప్రారంభమైన విధానము తండ్రీ కుమారుల సంబంధమే. దేవునిని అభ్యంతర పరచిన దేదియు మానవునిలో లేదు. దేవుని కుమారులైన ఆదాము, హవ్వలతో దేవుడు సంచరించుచు, సంభాషించుచుండెను (ఆది. 3:8).

లోకములోనికి పాపము ప్రవేశించిన తర్వాత కూడ సహవాసము కొరకైన ఆధారముగా ఉపయోగించు కొనగలుగు దానిని దేవుడు మానవులలో కనుగొనెను. మానవులకుండిన విశ్వాసము దేవునికిష్టమైనదై యుండెను (హెబ్రీ. 11:6). పతనమైన మానవునికొరకైన సహవాసము, మరియు శిక్షణ (fellowship and training) అను వాటిని కొనసాగించుటకు దేవుడు ఈ **అనభ్యంతరకరమైనగుణమును** ఉపయోగించు కొనెను.

యేసుక్రీస్తు సమర్పించిన రక్తపుబలి మరియు ఆ బలియుందు మన వ్యక్తిగత విశ్వాసము మనలను దేవునికి అనభ్యంతరకరమైన వారిగా చేసినను, ఆఖరుగా వాస్తవమును మనము గమనించవలసి యున్నది. అపొస్తలుడైన పౌలు చెప్పినట్లు యేసు సిలువపై మరణించక పూర్వము పాపము విషయములో పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించెను (రోమా. 3:25). గాని యేసు క్రీస్తు తన్నుతాను బలిగా సమర్పించుకొనిన తరువాత, దేవుడు తాను నీతిమంతుడై యుండుటకు, సిలువకు పూర్వము విశ్వాసులైన ప్రజల పాపములను పరిహరించి, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలు పరచెను (రోమా. 3:25). అలాంటి బోధనే మనము (హెబ్రీ. 9:15)లో కనుగొనగలము. అయినప్పటికిని యేసు మన బలిగా నుండునట్లు, క్రీస్తునందు మనము ఆయన కుమారులుగా దత్తత చేయబడునట్లు దేవుడు జగత్తు పునాది వేయక ముందే సంకల్పించెను. కావున, దేవుడు అబ్రాహాము వంటి విశ్వాసము గలవారిని నీతిమంతులుగా తీర్చెను (1 పేతురు 1:18,21; ఎఫెసీ. 1:4; ఆది. 15:6). సిలువకు ముందు విశ్వాసులమైతే, మన పాపములకు వెల చెల్లించవలసియున్నది, అయితే విశ్వాసులైన క్రైస్తవులకు ముందే వెల చెల్లించ బడినట్లుగా నున్నది.

మానవ పతనము నుండి మోషే ధర్మశాస్త్రము వరకు దేవునికిని, విశ్వాసుల కుటుంబముల కును మధ్యగల వ్యక్తిగత సంబంధము మీదనే దేవుని రాజ్యము ఉనికి కలిగియుండెను. సాధారణముగా దేవుడు కుటుంబ పెద్దలతో వ్యవహరించి యుండెను(ఆది. 15:1; 19:1; 28:10-13; 46:2). ప్రజల అనుదిన జీవన విషయములలో ఈ కాలమందు దేవుడు నేరుగా జోక్యము చేసుకొనెను. (ఆది. 6:13; 11:5; 19:14; 21:17; 45:7; నిర్గమ. 3:19).

మానవులంతా ఆదాము హవ్వల సంతాన మైనందున, అందరును మంచి చెడ్డల తెలివి కలిగియున్నారు (ఆది. 3:22; 1 కొరింథీ. 15:47-49). యుక్తవయస్కులైనప్పుడు వారు పాపుల గుదురని ఇది అర్థమిచ్చుచున్నది. కావున, వారికొరకు దేవుడు బలిపీఠము మరియు జంతుబలులను ఏర్పాటు చేసెను (ఆది. 8:20,21; 15:9; 22:2; 26:25; నిర్గమ.7:27). అబ్రాహాము జీవితకాలములో **మెల్కీసెదెకు యాజకత్వము** అమలులో ఉండెను. అది మోషే ధర్మశాస్త్రము వరకు పనిచేసినది. "యాజకులు మార్చబడిన యెడల అవశ్యముగా యాజకధర్మము సహ మార్చబడును" అని హెబ్రీ గ్రంథకర్త చెప్పెను (హెబ్రీ. 7:12). ఒక్క సాధారణ జీవితకాలమునకు మించి ఎక్కువ కాలములో మెల్కీసెదెకు యాజకత్వము అమలునందున్నట్లు కూడా ఈ గ్రంథకర్త సూచించు చున్నాడు (హెబ్రీ. 7:3).

ధర్మశాస్త్రము మరియు యాజకత్వము అను యీ రెండును సీనాయి కొండమీద దేవుడు మార్పుచేసి మోషేకు అనుగ్రహించెను. ఈ మార్పుకు పూర్వము దేవుడు, తన ప్రజలను సృష్టించిన రీతిలో, వారిని సృష్టించుటకొరకైన ఉద్దేశమున కనుగుణముగా వారికి ఉపదేశమిచ్చెను. మానవ ఆత్మలు అభివృద్ధి చెందు విధమును ధర్మశాస్త్రము వివరించినది(1 కొరింథీ. 9:21; రోమా 8:1,2). ఈ జీవ నియమమును ప్రజలు విడువక మీరుచుండినపుడు మోషేధర్మశాస్త్రము చేర్చబడినది (added) (గలతీ. 3:19). మోషే కాలము వరకును వాటిద్వారా జీవించునట్లు వారు అనేకమైన కట్టడలు, నియమములు కలిగియుండిరి. ఈ లేఖనమును ఆలోచించుము.

> *ఏలయనగా అబ్రాహాము నా మాటవిని నేను విధించిన దాని నా ఆజ్ఞలను నా కట్టడలను నా నియములనుగైకొనెనని చెప్పెను.* *ఆది. 26:5*

ఇంతవరకు చెప్పుకొనినదంతయు తన పరిపాలనను కొనసాగించుటకు దేవుడు చేసినట్టిదే. **ఈ కాలములో దేవుడు దేనితో** పనిచేసియుండెనో **మానవులలోనున్న ఆ గుణము** విశ్వాసమై **యుండెను.** దేవుడు ఆయన యొక్క విధులు, ఆజ్ఞలు, కట్టడలు మరియు ఆయనయొక్క నియమములందలి విశ్వానము ద్వారా నడిచినవారు నీతిమంతులుగా ఎంచబడిరి. విశ్వాసనియమము హేబెలు నుండి పనిచేయుచుడెనని మనకు తెలుయును (హెబ్రీ. 11:4).

దేవుడు పరిశుద్ధుడు మానవుడు అపరిశుద్ధుడు అను వాస్తవమునకు బదులు శాంతియుతమైన ఒక రాజ్యమునకు ఆధారము నీతికొరకైన విశ్వాసనియమమై యుండెను (రోమా. 4:1-8). దేవుని దృక్పథములో ఇది విశ్వాసులైన ప్రజలను అనభ్యంతరకరులుగా చేయును. తమయొక్క పరిపూర్ణ వ్యక్తిత్వము (total self)ను మానవులు అంగీకరించుటకు మానవులకు ఇట్టి స్థితి అవసరము. మరింత మంచి వారుగా మారవలసిన బాధ్యత వారికి లేదని దీని అర్థముకాదు అయితే అది రేపటి సంగతి. కాని, వారు నేడే తమ్మును తాము అంగీకరించుకొనవలసియున్నది. నేడు అనబడు సమయముండగానే, దేవుని కృపను వారు అంగీకరించిన పిమ్మట తమ్మును తాము అంగీకరించు కొనని పక్షమందు మరింత మంచి వ్యక్తులుగా మారుటకు రేపటి దినమున వారికి అసాధ్యము. ఇంకొకమాటలో చెప్పాలంటే, విశ్వాసులైన పిల్లలు తమ స్థితిని మెరుగు పరచు కొనుటకు కృషి చేస్తున్నయెడల, దేవుని నీతి దానము వారి పూర్వపు పాపములను మరియు ప్రస్తుతపు బలహీనతలు చేయు నేరారోపణ నుండి వారిని విడుదలచేయును.

**ప్రస్తుతమున మన స్వకీయ భావనాప్రతిమ** (own idealized self) అనగా, దేవుని చిత్తమునకు మనమెట్లు సంబంధించియుండవలెనని భావించుదుమో అను దానికిని, అసలు వ్యక్తిత్వమునకు (real self)ను మధ్యకొన్ని వైరుధ్యము (discrepancies) లుండును. అయినను, విశ్వాస విధానమును బట్టి దోషారోపణ లేని వారమైయున్నాము. ఆత్మీయ పెరుగుదలకు ఇట్టి విధానము ద్వారా లభించు నీతి తప్పక అవసరము. మానవుడు పాపములో పడిపోయిన వెనువెంటనే ఈ విధానము ఏర్పాటు చేయబడినది. నేటికిని క్రీస్తునందు ఈ విధానమే పనిచేయుచున్నది.

ఆదాము నుండి మోషే వరకు బహు తక్కువ మంది ప్రజలు విశ్వాస నాణ్యత (quality of faith) ను కలిగియుండిరి. తత్ఫలితముగా దేవుడు అవిశ్వాసులను తన రాజ్యములో కలుపుకొనలేకపోయెను. అబ్రాహాము విశ్వాసి. అబ్రాహాము దేవుని నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను. (ఆది. 15:6; రోమా. 4:13). జలప్రళయము ద్వారా అవిశ్వాసులనందరిని దేవుడు నిర్మూలించిన తరువాత కొన్ని వందలఏండ్లకు అబ్రాహాము పుట్టెను. నోవహు విశ్వాసమును బట్టి కేవలము ఎనిమిదిమంది మాత్రమే జల ప్రళయము నుండి రక్షింపబడిరి. (ఆది. 6:9).

అబ్రాహాము కాలములో దేవుడు అవిశ్వాసులను నిర్మూలించలేదు. కాని, **నిబంధనలు, వాగ్దానములు** అనుగ్రహించి, అబ్రాహామును ఆశీర్వదించుట ద్వారా భేదమును కనుబరచెను (ఆది. 12:13). ఈ నిబంధనలు నెరవేరుటకు రెండు వేల సంవత్సరములు పట్టినను దేవుడు తన ఉద్దేశ్యములను విరమించు కొనలేదు. అబ్రాహాము జీవించిన కాలములో అవిశ్వాసులలో నుండి విశ్వాసులను వేరుచేయుట దేవుడు చేసిన తక్షణ యేర్పాటు, దేవుని ప్రజలయొక్క విశ్వాసమూలమైన నీతికి ముద్రగాను, దేవుని నిబంధనకు సూచనగాను సున్నతి ఆచారము ప్రవేశపెట్టబడెను (రోమా. 4:11; ఆది. 17:11).

దేవుని నిబంధనలు **అబ్రాహాము సంతానమును** విస్తరింపజేసి అబ్రాహామును అనేక జనములకు తండ్రిగా చేసెను. అబ్రాహామునుండి జాతులు, రాజులు రావలసి యుండెను. దేవుడు వారికి రాజైయుండునట్లుగా, ప్రత్యేకింపబడిన స్థలముగా కనాను దేశము అనుగ్రహింపబడుటకు అబ్రాహాము సంతానమునకు నింబంధనలు, వాగ్దానములు చేయబడెను. ఆయన వారి రాజు. దయచేసి (ఆది. 17:2-14) చదువుము. వాగ్దాన సంబంధమైన కుమారునితో అబ్రాహాము మరియు అతని భార్యయైన శారా ఇదంతయు ఆరంభించిరి (రోమా. 9:6-12). అబ్రాహాము దేవునికి నమ్మకస్తుడుగానే నిలిచియుండినందున నిబంధనలన్నియు స్థిరపరచబడినవి (ఆది. 22:16,17).

మనకు మన ప్రస్తుత రాజు, యాజకుడు మరియు రక్షకుడునైన యేసు క్రీస్తును అనుగ్రహించి నట్టిదియునైన యొక వాగ్దానమును దేవుడు అబ్రాహాముకు దయచేసెను. క్రింది వాగ్దానములో అది చేరియున్నది.

> *మరియు నీవు నామాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదించబడును. నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను. ఆది. 22:18*

ఈ వాగ్దానము వలన నేడు జనాంగములన్నియు ఆశీర్వదింపబడెను (ఎఫెసి. 2:11-13). గలతీయ సంఘములకు పౌలు వ్రాసిన తన పత్రికలో సంతానము అను మాటను ఏకవచన ప్రయోగములో చూపించెను (గలతీ. 3:16). లోకమును ఆశీర్వ దించుటకు దేవుడు వినియోగించు కొనిన అబ్రాహాము యొక్క ఒకే సంతానము యేసుక్రీస్తు. అబ్రాహాము కుమారైయైయుండిన మరియ ద్వారా యేసుక్రీస్తు లోకము లోనికి వచ్చెను (లూకా 3:23-38). ఇవే వాగ్దానములు ఇస్సాకు, యాకోబుల ద్వారా తిరిగి నూతన పరచ(renewal)బడినవి. యాకోబు పేరుఇశ్రాయేలుగా మార్చబడినది. క్రీస్తుసంఘము నేడు ఇశ్రాయేలుగా గుర్తింపు పొందినది తత్ఫలితముగా, భూమిపై నేడున్న దేవుని రాజ్యపౌరులందరు అబ్రాహాము కుమారులై యున్నారు (అపో. కార్య. 26:18; గలతీ. 6:16; రోమా. 4:17) బాప్తిస్మమందు మనము క్రీస్తును ధరించుకొని దేవుని వాగ్దాన మూలముగా అబ్రాహాము యొక్క వారసులమైయున్నాము (గలతీ. 3:26-29).

ఆదాము కాలము మొదలుకొని మోషే కాలము వరకు దేవుని కుమారులపై దాడి జరుపుట ద్వారా సాతాను దేవుని రాజ్యమునకు వ్యతిరేకముగా తన పని ఆరంభించెను. మానవ స్వభావమును దేవుడు మార్పు చేయలేదు. లేక ఆయన తన సంకల్పమును విరమించు కొనలేదు (call off). విశ్వాసులైన వారు ఆయనను పరిపాలింపనిచ్చునట్లు దేవుడు వారిని ప్రోత్సాహించెను. దేవుని ప్రజలు విశ్వాసముతో నడిచినప్పుడు దేవుడు వారికి బహుమానముల నిచ్చెను. వారు తిరుగుబాటు చేసినప్పుడు తదనుగుణముగా తన ఆశీర్వాదములను నిలిపివేసెను. దేవుడు తన చిత్తము యొక్క సరిహద్దులను స్పష్టముగా నిర్వచించి, స్వచిత్తానుసారుల (self-willed)ను శిక్షించెను. తలిదండ్రులంతా తమ సొంతపిల్లల విషయములో ఎట్లు వ్యవహరించవలెనని ఆయన కోరుచున్నాడో అదేరీతిలో ఆయన తన బిడ్డలతో వ్యవహరించెను.

**దేవుని ప్రజలలోని జీవపు నాణ్యత** (quality life) **వారిని అనుమతించిన అత్యంత ఉన్నతమైన స్థాయిని బట్టి దేవుడు ఆదామునుండి మోషే వరకును తన ప్రజలతో** వ్యవహరించెను. ఏదెను తోటలో ఆదాము హవ్వలతో ఆయన వ్యవహరించినంత సన్నిహితముగా తన ప్రజలతో వ్యవహరించియుండకపోవుట దురదృష్టకరము. దేవుడు పరిశుద్ధుడు మరియు ఆయన ప్రజలు పాపముతో మలినమైపోయిరి. అయినను, నీతికొరకైన విశ్వాసనియమమును యేర్పాటు చేయుట ద్వారా ఆయన పరిమిత సహవాసమును కొనసాగించెను. విశ్వాసహీనులను, నియమమును అతిక్రమించు వారిని ఆయన పాలించలేడు. ఇశ్రాయేలు కుమారులలో విశ్వాసము సహజగుణ ముగా అరుదైనప్పుడు దేవుడు ధర్మశాస్త్ర విధానమును ఎట్లు ప్రవేశపెట్టెనో మన తదుపరి పాఠములో చూచెదము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుని రాజ్యమునకును, మానవులతో ఆయన చేయు సహవాసమునకును మధ్యగల సంబంధమేమి?
2. మానవులందరితో ఏ స్థాయినిబట్టి దేవుడు సహవాసము చేయగోరును?
3. యుగములన్నింటను సహవాసము నిమిత్తమై దేవుడు మానవుని ఆత్మీయస్థాయిని బట్టి ఎందుకు సర్దుబాటు చేసుకొనెను?
4. సహవాసము కొరకైన ఆధారమును అభివృద్ధి చేసుకొనుటకై దేవుడు మానవునిలోని ఏ గుణమును వినియోగించుకొనగలడు?
5. అబ్రాహాముతో నిబంధనలు చేసి, అతని వంశస్థులలో విశ్వాసమును కనుగొన లేకపోయిన తరువాత దేవుడేమి చేసెను?
6. ఆదాము పతనమునుండి మోషే వరకు దేవుని రాజ్యమును మానవులకు సాధ్యపరచిన దానినంతటిని గూర్చి యొక సాధారణ వివరణను ఇమ్ము?
7. మన యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వమును మనము అంగీకరింపవలసిన అవసరమే మున్నది? దేవుడు మనయొద్దనుండి కోరు వ్యక్తిత్వమునకు సరిపడునంతగా మన వ్యక్తిత్వములో ఒక భాగము సరితూగకపోయినయెడల దీనిని మనమెట్లు చేయుదుము?
8. తన ప్రజలకొరకైన ప్రత్యేకతను సాధించుటకు దేవుడు అనుసరించిన విధానములో నోవహు కాలమునకు, అబ్రాహాము కాలమునకును గల భేదమేమి?
9. క్రీస్తు సంఘ సభ్యులు నేడు దేవుని ఇశ్రాయేలు ఎట్లు అగుదురో వివరింపుము?
10. మంచిచెడ్డల తెలివిని పొందిన తరువాత దేవుడు మానవుల స్వభావమును మార్పు చేసియుండనందున మనలను సృష్టించుటలో తన ఉద్దేశ్యములను దేవుడు ఎట్లు సాధించియుండెను?